15న నేషనల్ జూరిస్ట్స్ కాన్ఫరెన్స్

ఖైరతాబాద్, మార్చి 11: బ్రహ్మకుమారీస్ జూరిస్ట్స్ వింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 15న గచ్చిబౌలిలోని గ్లోబ్ పీస్ ఆడిటోరియంలో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నేషనల్ జూరిస్ట్స్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు విశ్రాంత హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను బ్రహ్మకుమారీస్ ప్రశాంతి, రజనీ, అంజలి, కవితతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ సదస్సులో జడ్జిలు, జుడిషియల్ అధికారులు, న్యాయవాదులు, టాక్స్, ఫైనాన్స్ నిపుణులు, న్యాయ కళాశాల ప్రొఫెసర్లు హాజరవుతారని తెలిపారు. ముఖ్య అతిథులుగా సుప్రీం కోర్టు జడ్జి సరస వెంకటనారాయణ భట్టి, తెలంగాణ హైకోర్టు జడ్జిలు విజయసేన్ రెడ్డి, శ్రీ సుధా, సూరేపల్లి నంద, లక్ష్మీనారాయణ అలిశెట్టి, త్రిపురా హైకోర్టు జడ్జి అమర్ నాథ్ గౌడ్‌లు హాజరవుతున్నారన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

జూబ్లీహిల్స్,మార్చి 11: బ్యాంక్ రుణాలతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జీ హెచ్ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కులో పొదుపు సంఘాల సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌జీ సభ్యులు.. డీసీతోపాటు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఉషారాణి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూసీడీపీఓ వెంకట కిషన్‌రావు, తెలంగాణ అపెక్స్ బ్యాంక్ మేనేజర్, లైట్ హౌస్ ప్రాజెక్టు ప్రతినిధులు, ఎస్ఎల్ఎఫ్ ప్రెసిడెంట్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్‌పీలు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బీఆర్ఎస్ సీనియర్ నేత గట్టు రామచంద్రరావుకు పరామర్శ..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు గజమాలతో స్వాగం పలుకుతున్న మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు

మణికొండ, మార్చి 11 : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గట్టు రామచంద్రరావును మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధి, అల్కాపూర్ కాలనీలోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కలిసి పరామర్శించారు. గత కొన్ని రోజులుగా రాంచంద్రావు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రామచంద్రావు ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆరోగ్య విషయంలో వైద్యులు సూచించిన సలహాలను సక్రమంగా పాటించాలని ఆమె సూచించారు.

ఎమ్మెల్సీ కవితకు స్వాగతం..

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మణికొండకు వస్తున్న విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు ఆమెకు మంగళవారం ఘన స్వాగతం పలికారు. మణికొండ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ల్యాంకో హిల్స్ విద్యుత్ శక్తి ఆఫీసు వద్ద ఆమెకు స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో అల్కాపూర్‌లోని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గట్టు రామచంద్రరావు ఇంటికి వెళ్లి ఎమ్మెల్సీ కవితతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా లేకున్నా బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన 'గుడ్ మార్నింగ్ మణికొండ– ప్రజాభిప్రాయ సేకరణ' కార్యక్రమం అద్భుతమని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజలతో మమేకమై ఏ ఎన్నికలు జరిగినా గులాబీ జండా రెపరెప లాడించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపరెడ్డి, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, కీర్తిలతగౌడ్, విజయ లక్ష్మి, రాజేంద్రప్రసాద్, కిరణ్, షేక్ అరీఫ్, కృష్ణ రాజీ, సుమనశిని, భానుచందర్, ప్రవీణ్, బుద్దోల్ బాబు, మహేందర్, కృపాకర్, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్ చారి, శేఖర్, శివ, యుసేన్, తిరుపతి, మోనిశ్, ప్రశాంత్, రామాంజనేయులు, రామ కృష్ణా రెడ్డి, మధు చందన, బింధు, అ నూష, అన్ను, సంధ్య, అన్నపూర్ణ, సాగర్, హరి, ప్రసాద్, రాధిక, ప్రియా, జ్యోతి పాల్గొన్నారు.

111జీవోను ఎత్తివేసిన తర్వాతనే గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయాలి

సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహకార సంఘం డైరెక్టర్ అనంతరెడ్డి

మాట్లాడుతున్న గుర్రం అనంతరెడ్డి

శంషాబాద్ రూరల్, మార్చి 11 : 111జీవోను ఎత్తివేసిన తర్వాతనే గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించినట్టు సహకార సంఘం డైరెక్టర్ గుర్రం అనంతరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్నగోల్కొండ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 111జీవోను ఎత్తివేసిన తర్వాతనే గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిగా వ్యవసాయ ఆధారంగా జీవనం సాగిస్తున్న గ్రామాలను ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ మున్సిపాలిటీలో విలీనం చేయడంతో పేదలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గ్రామాలను మున్సిపాలిటీలలో ఆకారణంగా విలీనం చేసిందని తెలిపారు. మండలంలోని చిన్నగోల్కొండ, హమిదుల్లానగర్, బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, రషీద్‌గూడ, ఘాన్సిమియాగూడ, శంకరాపూర్ గ్రామాలను శంషాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేయడంతో ఆస్తిపన్నులు భారీగా పెరిగి పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. మున్సిపాలిటీలో విలీనం చేసిన గ్రామాల్లో కనీసం తాగునీటిని ఇవ్వని ప్రభుత్వం పన్నులు ఏ విధంగా వసూలు చేస్తారని ప్రశ్నించారు. గ్రామాల్లోని ప్రజలను ప్రభుత్వం మున్సిపాలిటీలో విలీనం చేసి ఇబ్బందులు గురిచేస్తున్న తీరుపై సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. ప్రభుత్వ తీరుపై న్యాయస్థానంలో పోరాడుతానని వివరించారు. తనకు సుప్రీం కోర్టు రెండు వారాల సమయం ఇచ్చినట్లు తెలిపారు.

కోర్టు తీర్పు.. పరువు హత్యలు చేసేవారికి గుణపాఠం

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్ల మూరి కృష్ణస్వరూప్

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణస్వరూప్

హిమాయత్ నగర్, మార్చి 11: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్లగొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ సెషన్ కోర్టు ఇచ్చిన తీర్పు కులదురంకారంతో పరువు హత్యలు చేసే వారికి ఒక గుణపాఠమని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్ల మూరి కృష్ణస్వరూప్ అన్నారు. మంగళ వారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రణయ్ హత్య కేసులో దోషుల్లో ఒకరికి ఉరి, మిగిలిన వారికి జీవితఖైదు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించడంతో దళిత సమాజమంతా హర్షిస్తుందన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల పట్ల వారి తల్లిదండ్రులు, బంధువులు కుల వివక్షతో చూడకుండా మానవతా బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోలి నరేశ్, నగర అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సుబ్బా రావు, గ్రేటర్ మహిళా శాఖ అధ్యక్షురాలు బండారి లావణ్య, మాల మహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు బండారి లావణ్య, మాల మహానాడు మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు రోజాలీల, రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ, నేతలు సత్యనారాయణ, హేమలత పాల్గొన్నారు.

అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దు

19వ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసిద్ధ



కూల్చివేతలను పరిశీలిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసిద్ధ

జూబ్లీహిల్స్, మార్చి 11: జీహెచ్ఎంసీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని 19వ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసిద్ధ పేర్కొన్నారు. మంగళవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని ఎర్రగడ్డలో అక్రమ నిర్మాణాల కూల్చివేత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. సుల్తాన్ నగర్ వికాస్‌పురి కాలనీలో 2 ఫ్లోర్లకు అనుమతి తీసుకుని 5 ఫ్లోర్లు నిర్మించారని తెలిపారు. ఇటువంటి అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్నారు. తొలుత 2 ఫ్లోర్లకు అనుమతి తీసుకున్న యజమానులు భవన నిర్మాణాన్ని పెంచాలని భావిస్తే మళ్లీ అదనపు నిర్మాణాల అనుమతికి దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అనుమతి లేకుండా లక్షలాది రూపాయలు వెచ్చించి భవన నిర్మాణం చేపడితే నష్టపోకతప్పదన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టే ప్రతి గృహ, వ్యాపార, వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నరేశ్, న్యాక్ ఏఈలు స్పందన, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి

శంషాబాద్ రూరల్, మార్చి 11 : ప్రభుత్వ భూముల రక్షణకు కృషి చేస్తున్నట్లు శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ తెలిపారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ఐ కృష్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది మండలంలోని పెద్దషాపూర్ గ్రామరెవెన్యూ పరిధిలోని 244 సర్వే నంబర్‌లో ఒక ఎకరా 30 గుంటల భూమి ప్రభుత్వానికి చెందినదికాగా అందులో బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో పీవోటీ చేయగా కొంతమంది కబ్జా చేయడానికి యత్నిస్తుండగా.. ఆ స్థలంలో ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేశాయించామని ఆర్ఐ వివరించారు. ప్రభుత్వ భూములను రక్షించడానికి రెవెన్యూ శాఖ అధికారులు పని చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో ఎక్కడైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు.

ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడండి ..

బండ్లగూడ, మార్చి 11 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ప్రత్యేక అధికారి శ్రీధర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం కమిషనర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బందితో ఆయన వివిధ అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్తి పన్నులు, మంచినీటి సరఫరా, వార్డుల వారీగా జరగవలసిన పనులు ,తదితర అంశాలపై ఆయన అధికారులు, సిబ్బందిని అడిగి వివరాలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవికాలం సమీపిస్తుండడంతో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు రా కుండా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యానికి ప్రాముఖ్యత ఇస్తూ 2024– 25 ఆర్థిక సంవత్సరానికి 100% ఆస్తిపన్ను వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారమే బీసీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

ఖైరతాబాద్, మార్చి 11: కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారమే బీసీలకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం బీసీల సంక్షేమానికి 2లక్షల 91 వేల కోట్ల బడ్జెట్ పెడుతామని చెప్పి కేవలం రూ.9,200 కోట్లు మాత్రమే కేటాయించి మోసం చేసిందన్నారు. 60శాతం ఉన్న బీసీలకు మూడు శాతమే బడ్జెట్ కేటాయించిందని, అందులో కూడా రెండు శాతమే ఖర్చు చేసిందన్నారు. ప్రస్తుతం కులగణన చేసిన దరిమిలా బీసీల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, సబ్ ప్లాన్‌కు రూ.50వేల కోట్లు, బీసీ, ఎంబీసీ సంచార జాతుల కార్పొరేషన్లకు రూ.5వేల కోట్లు, 24 బీసీ కులాల ఫెడరేషన్లలో ఒక్కోదానికి రూ.100 కోట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.7వేల కోట్లు పాత బకాయిలకు కేటాయించాలన్నారు. అలాగే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఓవర్సీస్ పథకానికి నిధులు కేటాయించలేదని, పూలే విద్యనిధికి తక్షణమే రూ.100 కోట్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటాపై ఈ నెల 16న నగరంలో బీసీ మేధావులు, కుల సంఘాలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, బీసీలకు రావాల్సిన నిధులపై రాహుల్ గాంధీకి నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, యుజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుమార్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరసింహా నాయక్, వెంకటేశ్ గౌడ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దషాపూర్ గ్రామ ముఖద్వారం నిర్మాణానికి భూమిపూజ

పెద్దషాపూర్ గ్రామ ముఖద్వారం కోసం భూమిపూజ చేస్తున్న గ్రామ నాయకులు

శంషాబాద్ రూరల్, మార్చి 11 : పెద్దషాపూర్ గ్రామ ముఖద్వారం నిర్మాణం కోసం మంగళవారం భూమిపూజ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రముఖ పారిశ్రామిక వేత్త గన్ శ్యామ్ పటేల్ సహకారంతో గ్రామ ముఖద్వార నిర్మాణం కోసం భూమిపూజ చేశామని, నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తామని వివరించారు. హైదరాబాద్– బెంగుళూరు జాతీయ రహదారి నుంచి గ్రామానికి వెళ్లే దారిలో ముఖద్వారం నిర్మాణం చేయడం కోసం గన్‌శ్యామ్ పటేల్‌ను కోరగా వెంటనే స్పందించిన ఆయన నిర్మాణం చేయిస్తానని హామీ ఇవ్వడంతో భూమిపూజ చేశామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామనాయకులు చెక్కల ఎల్లయ్య, సత్యనారాయణగౌడ్, రఘువీర్ పండిత్, కేదార్‌నాథ్, ప్రమోద్‌పటేల్, చెక్కల చంద్రశేఖర్, సయ్యద్‌గౌస్‌పాషా, బొద్దం నారాయణ, బద్రీనాథ్, కేశమోని లింగం, కుక్కల నర్సింహ, మల్లేశ్, గోవర్ధన్, మహేందర్, యాదయ్య, కార్తీక్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పీహెచ్డీ ప్రవేశ పరీక్ష దరఖాస్తు స్వీకరణ గడువు పొడగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీ ల కేటగిరి–2 పీహెచ్డీ సీట్ల భర్తీకి నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసేందుకు గడువును పొడిగించినట్లు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. రూ.2000 అపరాధ రుసుముతో ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

ఎంఫార్మసీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఫార్మసీ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ రెండో సెమిస్టర్ వన్ టైం ఛాన్స్ బ్యాక్లాగ్ పరీక్షలను ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

కమ్యూనిటీ హాల్లో మౌలిక సదుపాయాలు

బేగంపేట్, మార్చి 11: బేగంపేట డివిజన్లోని పాటిగడ్డ కమ్యూనిటీ హాల్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసినందుకు గాను సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కొంతకాలంగా పాటిగడ్డ కమ్యూనిటీ హాల్లో లైట్లు ఫ్యాన్లు లేకపోవడంతో అక్కడ శుభకార్యాలు చేసుకునేందుకు బస్తీవాసులు ఇబ్బందులు పడుతుండేవారు. ఈ విషయాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి స్థానిక బస్తీ నాయకులు బీఆర్ఎస్ నాయకులు శేఖర్ ముదిరాజ్ శ్రీనివాస్ గౌడు తీసుకు వెళ్లారు. దీంతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి కమ్యూనిటీ హాల్‌లో లైట్లు ఫ్యాన్లు ఏర్పాటు చేయించారు. దీంతో బస్తీవాసులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

సర్కార్ బడుల్లో సౌకర్యాల కల్పనకు కృషి

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, విద్యాధికారి విజయకుమార్, తదితరులు

మణికొండ, మార్చి 11 : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో సమాజాభివృద్ధి కోసం భవిష్యత్తులో మార్గదర్శకులుగా నిలవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాశ్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ నిధుల ద్వారా రూ. 81 లక్షలతో నిర్మించిన ఆరో తరగతి గదులు, రూ. 1.43 లక్షలు ఏడబ్ల్యూపీ నిధుల ద్వారా నిర్మించిన 11 తరగతి గదులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను ముందుగానే అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంగా ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో పలు సౌకర్యాలను ఇప్పటికే కల్పించామని, నూతనంగా మరో పదకొండు అదనపు తరగతి గదులను నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. భవిష్యత్తులో నార్సింగ్ పాఠశాలను జూనియర్ కళాశాలగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్ని సర్కారు బడుల్లో ఇదే తరహాలో సకల సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ ప్రదర్శనలు, ఆటపాటలను ఎమ్మెల్యే తిలకించారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను అభినందించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు కుమార్‌గౌడ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్ ముదిరాజ్, గండిపేట మండల విద్యాధికారి విజయ్‌కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, మాజీ సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు..

ఖైరతాబాద్ : పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం రాత్రి ఆపరేషన్ రోప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పంజాగుట్ట నుంచి అమీర్‌పేట వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించారు. గత కొంత కాలంగా రోడ్లు, పుట్‌పాత్‌లను చిరు వ్యాపారులు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో వాటిని తొలగించి వ్యాపారులను హెచ్చరించారు. ।

మోడల్ రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

అమీర్పేట్, మార్చి 11: సనత్ నగర్ డివిజన్ మోడల్ కాలనీలో రోడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జీహెచ్ఎంసీ ఈఈని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సనత్‌నగర్ డివిజన్ మోడల్‌కాలనీ రోడ్ల నిర్మాణ అంశాన్ని కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డి.బుచ్చిబాబు నేతృత్వంలో ప్రతినిధులు వీరభద్రరావు, శశికాంత్, రవీంద్ర బాబు బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. మోడల్ కాలనీ ప్రధాన రహదారిపై ఉన్న పుట్ ఓవర్ బ్రిడ్జి లిఫ్టు పనిచేయడం లేదని, లిఫ్ట్ పని చేయకపోవడం వల్ల వయోధికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ ఈఈని వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ డివిజన్లోని మోడల్ కాలనీలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా, ప్రభుత్వం మారడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి.

కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

హిమాయత్ నగర్, మార్చి11: కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కంటి, పంటి పరీక్షల శిబిరం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం విపరీతంగా సెల్‌ఫోన్‌ను వినియోగించడం, రాత్రుల్లో సకాలంలో నిద్ర పోకుండా మేల్కొని ఉండటం, ఆహారపు అలవాట్ల వల్ల కంటి సమస్యలు ఉత్పన్న మవుతాయని తెలిపారు. విద్యార్థులతో పాటు స్థానికంగా ఉన్న చిన్నారులు, మహిళలు సైతం కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసన్ కంటి దవాఖాన వైద్య బృందం శ్రీకాంత్, నాగరాజు, వెంకట్, నవీన్, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాపోలు శ్రీనివాస్, అధ్యాపకులు వై.ఉమ, సూర్యకుమారి, సీవీఎల్ నారాయణ, డాక్టర్ గంగాధర్, శ్రీనివాస్, డాక్టర్ ఆదాము, డాక్టర్ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

అద్దెకు ఇచ్చారు.. దౌర్జన్యం చేశారు

వ్యాపారి ఫిర్యాదుతో యజమానులపై కేసు

బంజారాహిల్స్,మార్చి 11: అద్దెకు ఇచ్చిన షాపు నిర్వాహకుడిని బెదిరింపులకు గురిచేయడంతో పాటు మోసం చేసి ఖాళీ చేసేందుకు యత్నించిన వ్యాపారులపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. వివరాల్లోక